

## జాతీయ ఓబీసీ పోస్టర్ల ఆవిష్కరణ

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.

W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

28-7-2025








# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది
- సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




06

భద్రాద్రి కొత్తగూడెం, మహా

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై కొత్తగూడెం ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## తగినంత యూరియా ఇవ్వాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులకు యూరియా అందకపోవడం వల్ల తీవ్ర సంక్షోభం నెలకొనడంతో, కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



07

## టెస్ట్ ట్యూబ్ మాయలో దోపిడి

- ఐ వి ఎఫ్ పేరుతో జీవాల సరఫరా వ్యాపారం
- ఉమ్మడి జిల్లాలో అద్దె గర్భధారణ మాఫియా
- సంతాన ఆశపై శాపంలా టెస్ట్ ట్యూబ్ బేబీ కేంద్రాలు
- తల్లితనాన్ని వ్యాపారంగా మార్చిన ఖమ్మం క్లినిక్‌లు
- బిడ్డల ట్రాఫికింగ్‌కు ఐ వి ఎఫ్ కేంద్రాలే మార్గమా?




07



02

## 29న ఖమ్మంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపరాజు రామచంద్రరావు ఈనెల 29వ తేదీన ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారనీ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తెలియజేశారు.



04

## బోనమెత్తిన పల్లెలు...

మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం శ్రావణ మాసం సందడి కనిపించింది. బోనాలు పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలం లోని కొత్తకొత్తూరులో ముత్యాలమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని భారీ ప్రదర్శన నిర్వహించారు.

# ఈనెల 29న ఖమ్మంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన

## పర్యటనను విజయవంతం చేయండి... బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి

**ఖమ్మం, మహా:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నారపరాజు రామచంద్ర రావు ఈనెల 29వ తేదీన ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారనీ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తెలియజేశారు. ఆదివారం నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగా 29 న ఉదయం 8 గంటలకు జిల్లా సరిహద్దులోని నాయకన్ గూడెం టోల్ ప్లాజా వద్ద వారికి జిల్లా భాజాపా శ్రేణులు స్వాగతం పలుకుతారు. అక్కడనుండి కూసుమంచిలోని శివాలయం కు 9 గంటలకు చేరుకొని పూజా కార్యక్రమం లో పాల్గొంటారు. ఖమ్మం నగరంలోని కాల్వడ్డు నుండి 10 గంటలకు నిర్వహించే బైక్ ర్యాలీ లో పాల్గొంటారు.



అనంతరం ఖమ్మం నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో 11 గంటలకు నిర్వహించే పబ్లిక్ మీటింగ్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు నగరంలోని సూర్య తేజ హోటల్లో మేధావులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు.

# తెలంగాణలోనూ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి

**ఖమ్మం, మహా:** తెలంగాణలో జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల మాదిరి పింఛన్ సౌకర్యం కల్పించాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటీ –డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమిళనాడు, కేరళ, బీహార్ తదితర రాష్ట్రాలు జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యాన్ని అమలు చేస్తున్నాయని ఈ క్రమంలోనే బీహార్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి పింఛన్ ను –రూ.15వేలకు పెంచడం పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) హర్షం వ్యక్తం చేసింది. తెలంగాణలోనూ అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరింది. అక్రిడేషన్ల ప్రక్రియ ఆలస్యమవుతుండడంతో హెల్త్ కార్డులపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో క్యాషెస్ –వైద్యం అందించేవిధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని దానితో పాటు ప్రభుత్వమే జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రీమియం చెల్లించాలని వెంకటేశ్వరరావు, పాపారావు లు కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించేవిధంగా అన్ని ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రభుత్వమే ప్రత్యేక జీవో జారీ చేయాలని వారు కోరారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు.





# నూతన వధువరులను ఆశీర్వదించిన ఇమ్మడి

**కారేపల్లి, మహా :** కారేపల్లిలో బాలాజీ హెూటల్ యాజమాని మారబోయిన రామచంద్రయ్య(రాము) కుమారుడు వంశీ–పావని ల నిశ్చితార్థ వేడుక ఆదివారం జరిగింది. ఈవేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు,హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సురేందర్ మనియార్, మేదరి వీరప్రతాఫ్(టోనీ), మల్లెల నాగేశ్వరరావు, మహమ్మద్ యాకూబ్అలీ, తాజుద్దీన్, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సంఘాన్ని బలోపేతం చేసుకుందాం

**ఖమ్మం రూరల్, మహా:** జర్నలిస్టుల హక్కుల సాధనకై టీయూడబ్ల్యూజే(ఐజేయు) సంఘాన్ని మరింత బలోపేతం చేసుకుందామని ఆ సంఘం జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు,మైసా పాపారావు అన్నారు. ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు లో గల సిపిఐ కార్యాలయంలో వారిరువుకి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. తొలుత జర్నలిస్టులు బొకేలు, సెలవులతో సత్కరించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రభూమి జర్నలిస్ట్ పెరుమల్లపల్లి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు మాట్లాడారు... ఐ జే యు యూనియన్ కి ఖమ్మం రూరల్ మండలం ఎంతో బలమైన కేంద్రంగా పేర్కొన్నారు. ఈ బలంతో మరింత బలంగా యూనియన్ విస్తరణకు కృషి చేయాలని సంఘం జర్నలిస్టులకు తెలిపారు. జిల్లా కమిటీ నుంచి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. తమను ఆహ్వానించి సన్మానం చేసిన ఖమ్మం రూరల్ మండల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# జాతీయ ఓబీసీ పోస్టర్ల ఆవిష్కరణ

**ఖమ్మం సిటీ, మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ పోస్టర్లు,కరపత్రాలను ఆవిష్కరించారు.ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పల వెంకటరమణ, హైకోర్టు సీరియస్ న్యాయవాది చెరుకూరి శేషగిరిరావు,మున్నూరుకాపు ప్రముఖుడు జైపాల్ రెడ్డి తదితరులతో కలిసి పోస్టర్లు , కరపత్రాలను ఆవిష్కరించారు.బీసీ రిజర్వేషన్స్ ఆరాధ్యుడు "బీపీ మండల్ డే"సందర్భంగా జాతీయ ఓబీసీ 10వ మహాసభ ఆగస్ట్ 7వతేదీన గోవాలోని సాంటక్రూజ్ వద్ద ఉన్న శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరుగుతుంది."ఛలో గోవా" పేరుతో నిర్వహిస్తున్న ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ వద్దిరాజును సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్ తదితర ప్రముఖులు శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు.పోస్టర్ల ఆవిష్కరణ సందర్భంగా "జై బీసీ జైజై బీసీ","వర్థిల్లాలి వర్థిల్లాలి బీసీ ఐక్యత వర్ధిల్లాలి","సాధిద్దాం సాధిద్దాం రాజ్యాధికారం సాధిద్దాం"అంటూ నినదించారు.



# ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు

**ఖమ్మం అర్బన్, మహా:** ముస్తాఫ్ నగర్ స్థానిక 24వ డివిజన్ ముత్యాలమ్మ తల్లి గుడి లో ముత్యాలమ్మ తల్లీ బోనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి దంపతులు పాల్గొని ప్రారంభించి అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి అందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో , పిల్లాపాపలతో , పాడి పంటలతో , సిరి సంపదలతో మళ్లీ వచ్చే సంవత్సరం శ్రావణమాసం బోనాలు మీకు సమర్పించేలా చూడాలని వేడుకున్నారు.



# పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం

**తిరుమలయపాలెం, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఇటీవల పలు కారణాలతో మరణించిన తిరుమలయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి, పాపాయిగూడెం, పిండ్రిప్రోలు, కేశవాపురం, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, పాతర్లపాడు పడమటి తండా, చంద్రు తండా, మేడిదపల్లి, బచ్చోడు జూపెడ, కాకరవాయి గ్రామాలకు చెందిన ఒక్కో మృతుల కుటుంబాలకు రూ.10000 చొప్పున ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ , మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శీను, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ , నాయకులు ఉన్నం రాజశేఖర్, తాటికొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# వర్ధంతి వేడుకలలో మంత్రి తుమ్మల

**తల్లాడ, మహా:** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి, ఆయన సతీమణి జక్కంపూడి ప్రేమలత దంపతుల ప్రథమ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వారి కుమారుడు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వేడుకలకు ముఖ్యఅతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మహా పత్రిక
ann తెలుగు



# కారేపల్లిలో ఘనంగా మంజుల జన్మదిన వేడుక





**కారేపల్లి, మహా :** కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు కారేపల్లికి చెందిన పగడాల మంజుల జన్మదిన వేడుక ఆధివారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. కారేపల్లి పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ కార్యకర్తలఅభిమానంతో తాను ఈ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పధకాలను ప్రజల దరికి చేర్చుటమే మన కర్తవ్యమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొలగాని శ్రీనివాస్, అడ్డగోడ ఐలయ్య, పెద్దబోయిన ఉమాశంకర్, హనీఫ్, మర్సకట్ల రోషయ్య, హేమలతబాలాజీ, చాగంటి వెంకటేశ్వర్లు, సట్టు వీరభద్రం, ఆదెర్ల రాములు, రెడ్డిబోయిన జగ్గయ్య, బోడ రవి, మజీద్ పాష, ఈసాల చాయాదేవి, బానోత్ కోటి, భూక్యా బాలు, తదితరులు పాల్గొన్నారు.

**సన్మానించిన మున్నూరుకాపు సంఘం**

కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల పుట్టిరోజు సందర్భంగా మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు ఆమెను సన్మానించారు. మంజుల ఇంటివద్ద జరిగిన వేడుకలో పాల్గన్నా మున్నూరుకాపు సంఘనాయకులు మంజుల – మోహన్‌కృష్ణ దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు ,మున్నూరుకాపు నగర అధ్యక్షులు మదూరి పూర్ణచంద్రరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సముద్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా సాబీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 (మహా):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కే సాబీర్ షాషా ఎన్నికయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ (మియాజానీ నగర్) లో రెండవ రోజు ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్ష్యంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మహాసభలో సిపిఐ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకున్నారు. 79 మంది కౌన్సిల్ సభ్యులు, 27 మంది కార్యవర్గ సభ్యులు మరో ముగ్గురు ఆహ్వానితులుగా 30 మందితో కార్యవర్గం మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.



# డిఆర్ఎఫ్ సిబ్బందికి విపత్తు నిర్వహణపై 10 రోజుల శిక్షణ

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బందికి 10 రోజుల విపత్తు నిర్వహణ శిక్షణ ప్రారంభమైంది. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో విపత్తులు సంభవించినప్పుడు తగిన సమయంలో ఎలా స్పందించాలి, ప్రజలను సురక్షితంగా ఎలా రక్షించాలో వివరంగా అవగాహన కల్పిస్తున్నారు. ప్రత్యేకంగా వరదల సమయంలో బోట్ ఆపరేషన్, ప్రమాదం ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే తీరుపై ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడుతోంది. అలాగే రోప్ రెస్క్యూ, సి పీ ఆర్ ఫ్లోటింగ్ డివైసెస్ వినియోగం, ప్రాథమిక చికిత్స, రక్షణ సామగ్రి వాడకంపై నిపుణుల ద్వారా శిక్షణ కొనసాగుతోంది.

# విద్యావ్యవస్థపై ప్రభుత్వం వైఫల్యం

**ఖమ్మం సిటీ, మహా:** ప్రభుత్వ విద్యను పరిరక్షించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) నేతలు ఆరోపించారు. ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఇబ్బందుల్లో ఉండగా, ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో కమిషన్ల కోసమే ప్రణాళికలు రూపొందిస్తుందని విమర్శించారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల విద్యావ్యవస్థ సంక్షోభంలో పడిందన్నారు. అలాగే, కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన 15% బడ్జెట్ నిధుల కేటాయింపు, రీయంబర్స్మెంట్, స్కాలర్‌షిప్ లకు



సంబంధించిన హామీలు నెరవేరలేదని తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత బస్సు పాసులు అందించాలని డిమాండ్ చేశారు. నెలనెలా ఎమ్మెల్యేలు, అధికారులకు జీతాలు ఇస్తుంటే విద్యార్థుల పట్ల మాత్రం మొండి వైఖరి ఎందుకని ప్రశ్నించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ డొనేషన్ల పేరిట విద్యార్థులపై భారాన్ని మోపుతున్నా, అధికారులు మౌనంగా ఉండటం దారుణమన్నారు. ఫైర్ సేఫ్టీ, నీటి సదుపాయం, వెలుతురు లేకుండా పాఠశాలలు నడపడం, అర్హత లేని టీచర్లను తక్కువ జీతాలకు నియమించడం వంటి అంశాలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సాధిక్, వినయ్, కార్యదర్శులు యశ్వంత్, శశికిరణ్, నాయకులు నాసిర్, పృథ్వీ, కార్తీక్, సందీప్, సురేష్, ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంతాన సాఫల్యం మాటున గలీజ్ దందాపై న్యాయవిచరణ జరిపించాలి

**ఖమ్మం సిటీ, మహా:** సంతానం లేని దంపతులకు పిల్లలు కలిగించే పూచి మాది అని చెప్పుకొని సాఫల్య కేంద్రాలు సుమారు ఐదు లక్షలు మించి ఫీజు వసూలు వసూలు చేస్తుంటున్నారని




ఆరోపణలు ఉన్నాయి మరికొన్ని కేంద్రం అయితే లక్షలు వసూలు చేసి చేతులు చేతులెత్తిస్తుంటాయి ఇంకొన్ని ఏకంగా అనైతిక వ్యాపారం పాలపడుతున్నాయని పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. దంపతులకు పిల్లలు కావాలని బలహీనతను దృష్టిలో పెట్టుకొని కొంతమంది డాక్టర్స్ స్టైకింగ్ పేరుతో ఇంజక్షన్ ఇచ్చి ప్రయత్నాలు చేస్తారు ఆ తర్వాత ఐ వి ఎఫ్ ఐ యూ ఐ పద్ధతులు అమలు చేస్తారు చాలా కేసుల్లో దాతనుంచి సేకరించిన వీర్యకణాల ను అండాల రహస్యంగా వినియోగిస్తారు ఇవి రాష్ట్రవ్యాప్తంగా అనుమతి లేకుండా అనేక సంతానా సాఫల్య కేంద్రాలు నడుస్తున్నాయని వాటిపైన సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేదని అనుమతులేని వాటిపై చర్య తీసుకోవాలని వారి ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. చాలామంది ఆర్థిక అవసరాల కోసం వీర్యం అండాలు దానం చేయడానికి ముందుకు వస్తూ ఉంటారు ఇందుకోసం సంతన సాఫల్యం కేంద్రాలు ఏజెంట్లు నియమించుకుంటాయి మంచి శరీర పుష్టి ఉండి క్రీడాకారుల కనిపి ఆకర్షణమైన కళ్ళు ఎత్తునుండి యువతను అండ దానానికి ఎంచుకుంటాయి పేదరికంలో ఉండే యువతకు గాలమేసి తన పని పూర్తి తీసుకుంటారు బాధితులకు నుండి మాత్రం లక్షల రూపాయలు వసూలు చేస్తారు.

# పేకాట స్థావరంపై దాడి

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరు మోటార్ బైకులు 9 సెల్ ఫోన్లు తోపాటు నగదు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన ఎస్సై బైరు గోపి తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ ఆలయ పరిసరాల్లో పేకాట అడుతున్నారని సమాచారంతో ఆ స్థావరం పై దాడి చేశారు. ఈ దాడిలో ఇల్లందుకు చెందిన 12 మంది వ్యక్తులు పేకాడుతూ దొరికారు. వారి వద్ద రూ. 25700 నగదు, 6 మోటార్ సైకిళ్ళు 9 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి 12 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బీ.గోపి తెలిపారు. అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడితే సహించేది లేదని ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలపై ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు భూక్య శంకర్, హరి, ఓంకార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# కేటాయింపులు ఘనం ఖర్చు పాక్షికం

- గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం
- పోడు భూములకు తక్షణం పట్టాలివ్వాలి
- గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి నాయక్
- ఘనంగా ఖమ్మం జిల్లా ఏడవ మహాసభ




**ఖమ్మం సిటీ, మహా:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు సంబంధించి బడ్జెట్లో కేటాయింపులు ఘనంగా చేస్తున్నా ఖర్చు మాత్రం చేయలేకపోతున్నారని చాలా సందర్భాల్లో గిరిజన బడ్జెట్ను ఇతర శాఖలకు మళ్లిస్తున్నారని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి నాయక్ ఆరోపించారు. ఆది నుంచి గిరిజనులకు కేటాయించిన బడ్జెట్ను పూర్తి స్థాయిలో ఖర్చు చేయకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ గిరిజన సమాఖ్య ఏడవ జిల్లా మహాసభ ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. బోనోత్ భరత్, తేజావత్ కృష్ణ, అమరయ్య, బానోత్ జగన్, ఇర్పా సురేష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన మహాసభలో రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి గిరిజనులకు ఏదో ఒక రూపంలో అన్యాయం -జరుగుతూనే ఉందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలక వర్గాలు వివక్ష ప్రదర్శిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పించాలని రామ్మూర్తి డిమాండ్ చేశారు. ఇప్పటికీ మౌలిక వసతులకు నోచుకోని అనేక గిరిజన గ్రామాలు ఉన్నాయని వెంటనే మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించాలన్నారు. గిరిజనులు పోడు నరికి సాగు చేసుకుంటున్నారని పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులందరికీ భూ హక్కు పత్రాలు అందజేయాలని, పాసు పుస్తకాలు జారీ చేసి రుణ సౌకర్యం కల్పించాలని రామ్మూర్తి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల గిరిజన జనాభా ఉందని వీరి పరిస్థితి దయనీయంగా ఉందని ఆయన తెలిపారు. నీరు, అడవి, భూమి పై -ఆధారపడి జీవించే గిరిజన హక్కులను హరిస్తున్నారన్నారు. దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న మంగాపురం గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని ఆయన కోరారు. గిరిజన రైతులకు ఇందిరా జల వికాస్ పథకంలో భాగంగా సాగునీటి వసతి కల్పించాలని ట్రైకార్ రుణాలను మంజూరు చేయాలని ఆయన కోరారు. మహాసభలో పేర్కొన్న డిమాండ్లకు అనుగుణంగా భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు -నర్సింహారావు, జాగర్లమూడి రంజిత్, రామ్మూర్తి, బానోత్ బచ్చారావు, రిటైర్డ్ ఆర్డీవో నునావత్ పాండురంగా, బానోత్ రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక

ఏడవ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా నునావత్ పాండురంగా, అధ్యక్షులుగా నాగేశ్వరరావు, కార్యదర్శిగా జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్గా బోడా వీరన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాంబాబు లు ఎన్నికయ్యారు.

## కృష్ణమూర్తి లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది



**తల్లాడ, జులై,27, (మహా):** 43ఏళ్ల నా రాజకీయ జీవితంలో నేను కష్ట నష్టాల్లో ఉన్నప్పటికీ నన్ను నమ్ముకున్న వ్యక్తిగా, సుదీర్ఘకాలం పాటు నా రాజకీయ జీవితంలో నాతో నడిచిన కృష్ణమూర్తి లేకపోవడం తనకెంతో తీరని లోటని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మలతో పాటు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జక్కంపూడి కుమారుడు కిషోర్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కృష్ణమూర్తి లాంటి స్నేహితులు ఉండటం వల్లే తాను ఈ గ్రామాన్ని, మండలాన్ని అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. ఆయనతోపాటు ఈ ప్రాంత ప్రజలు అంటే తనకెంతో నమ్మకమని, ఏ పార్టీలో ఉన్నప్పటికీ తనను ఆశీర్వదించారని అన్నారు. కృష్ణమూర్తి మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన చుట్టుపక్కల గ్రామాలకు చేసిన అభివృద్ధి నిరంతరం గుర్తుంటుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, దగ్గు ల రఘుపతి రెడ్డి, దీవెల కృష్ణయ్య, దిరిశాల నరసింహారావు, సామినేని రామ అప్పారావు, అడపా అనిల్ చౌదరి, గంగాదేవి పాడు సొసైటీ ఛైర్మన్ తూము వీరభద్రరావు, బుద్ధిసాగర్ పాల్గొన్నారు.

## చిన్నారి మహితా రెడ్డిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు



**తల్లాడ, మహా:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ వీడీసీ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ జోనల్ ఛైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, లలిత కుమారి దంపతుల మనవరాలు (దగ్గుల ఉమేష్ రెడ్డి, సింధు దంపతుల కుమార్తె) మహితా రెడ్డి అన్నప్రాసన వేడుక ఆదివారం తల్లాడలోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు జివిఆర్, దగ్గుల నాగిరెడ్డి, కిషోర్ రెడ్డి, తేల్లూరి రఘు పాల్గొన్నారు.

## బోనమెత్తిన పల్లెలు...



**నేలకొండపల్లి, జులై 27 మహా :** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం శ్రావణ మాసం సందడి కనిపించింది. బోనాలు పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ముత్యాలమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని భారీ ప్రదర్శన నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో ఆటా, పాటలతో సందడి చేశారు. పాడి పంటలు బాగుండాలని... ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని కోరుతూ..బోడ్రాయి వద్ద మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు. మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ. తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీజెపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, గ్రామ పెద్దలు కల్యాణం నాగేశ్వరరావు. మూడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న అధికారులు



**తల్లాడ, జులై,27, (మహా ):** స్థానిక మండలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ఎక్కడికి ఎక్కడ లోతట్టు ప్రాంతాలలో మురుగునీరు చేరుకుంది ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఆగిన వర్షపు నీటిని తొలగిస్తూ నీరు చేరుకున్న ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లిస్తూ దోమలు ఆ నీటి పైన గుడ్లు పెట్టకుండా దోమలు ప్రబలకుండా వ్యాధులు రాకుండా దానిపై పైరెత్రం అనే మందును చల్లి దోమల వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టారు.

గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణారావు అడుగడుగునా సలహాలు ఇస్తూ ఆశా వర్కర్లను గ్రామపంచాయతీ సిబ్బందిని నిరంతర పర్యవేక్షణలో ఉంచి ఏ ప్రాంతంలో ఎలాంటి పరిస్థితి నెలకొన్నది అనే సమాచారాన్ని తెలుసుకొని తగు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా తీజ్ ఉత్సవం ప్రతిరోజు జరుపుకోవాలి

**టేకులపల్లి - మహా :** జిల్లా కేంద్రంలో నిర్వహించిన జగదాంబ మేరమ్మ బుడియా బాపు గిరిజన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు మహారాజ్ పాల్గొని మాట్లాడుతూ 1-8-2025 నుండి 10-8-2025 వరకు తీజ్ ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా మాలోతు రమేష్ స్వామి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నునావత్ బాలుస్వామి ప్రధాన కార్యదర్శిగా అజ్మీర పూల్ సింగ్ స్వామి ప్రచార కార్యదర్శిగా భూక్యా బాలు స్వామి ప్రచార సహాయ కార్యదర్శిగా భూక్యా సంపత్ స్వామి నీ నియమించడం జరిగింది.

# లైసెన్స్ సర్వేయర్ ఫైనల్ పరీక్ష



**ఖమ్మం, మహా :** జిల్లా పరిధిలో లైసెన్స్ సర్వేయర్ ఫైనల్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు థియరీ (సిద్ధాంత) పరీక్ష, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్లాటింగ్ (గీయడం) పరీక్ష నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షలకు మొత్తం 587 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, వీరిలో 442 మంది హాజరయ్యారు. హాజరు శాతం 75.30గా నమోదు కాగా, 145 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ప్రతి సెషన్‌కు హాజరైనవారి సంఖ్య, శాతం ఒక్కటే ఉండటం గమనార్హం.

# రాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరగాలి




**నేలకొండపల్లి, జులై 27 మహా :** ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం అవుతాయని అందుకు అవసరమైన భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకుని ఉద్యమించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం నేలకొండపల్లిలోని మోటాపురం గ్రామంలో బి కే ఆర్ ఫంక్షన్ హాల్ లో మల్లెల సన్మాతరావు అధ్యక్షతన జరిగిన పార్టీ పాలేరు డివిజన్ కమిటీ వర్క్ షాప్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్టీ శ్రేణులు నిత్యం అధ్యయనం చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రభుత్వాలనుసరిస్తున్న అసమర్ధ విధానాల ఫలితంగా యువతకు సరైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు బానిసై వారి విలువైన జీవితాలను భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారన్నారు. యువత సమస్యలు పరిష్కారం కావాలంటే రాజకీయాలలో యువత భాగస్వామ్యం మరింత పెరగాలన్నారు. గ్రామాలలో పార్టీ పునాదిని మరింత పటిష్టం చేసేందుకు పార్టీ గ్రామ శాఖలు ప్రజలను నిత్యం అంటిపెట్టుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ వర్క్ షాప్ లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాలేరు డివిజన్ కమిటీ ఇంచార్జ్ బండి రమేష్, జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, బండి పద్మ, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల కార్యదర్శులు కె.వి రామిరెడ్డి పాల్గొన్నారు.

# అన్నా రండి...! హార్ట్లీ వెల్కమ్...!!

**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచిన సంఘటన ఇది. తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరిని తొలిసారి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆతిథ్య శైలిలోనూ, ఆత్మీయత భాషలోనూ మరో మారు తనదైన ముద్రవేశారు. "అన్నా రండి... హార్ట్లీ వెల్కమ్!" అంటూ స్వయంగా ఆహ్వానం పలికిన ఆయన, రాజకీయ గౌరవానికి మానవీయతను మేళవించిన మంత్రిగా అభినందనలు అందుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కి తిరుగు ప్రయాణంలో ఉన్న వాకిటికి, పొంగులేటి వినయపూర్వక ఆహ్వానం అందగా%ొ% ఆయన క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. సాంప్రదాయ బద్ధంగా శాలువా కప్పి, జ్ఞాపికను బహుకరిస్తూ ఘనంగా సత్కరించిన పొంగులేటి, ఖమ్మం జిల్లాలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, విస్తరిస్తున్న సంక్షేమ పథకాలపై మానసికంగా మమకారాన్ని చాటారు.



# శ్రావణ మాసం ఎఫెక్ట్

- చికెన్ ధరలు ధమాల్
- తలలు పట్టుకున్న వ్యాపారులు
- పోటాపోటీగా తక్కువ ధరలకు అమ్మకాలు
- ఐన ఇష్టం చూపని నాన్‌వెజ్ ప్రియులు



**ఖమ్మం, మహా:** పవిత్ర శ్రావణ మాసం ప్రారంభం కావడంతో... ప్రజల ఆహార అలవాట్లే మారిపోయాయి. ఉపవాసాలు, వ్రతాలు, దేవారాధనలు పెరగడంతో మాంసాహారం తినేవారి సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ పరిణామం మాంసాహార ధరలపై తీవ్ర ప్రభావం చూపింది. ముఖ్యంగా చికెన్ ధరలు గడచిన నెలలతో పోల్చితే ఆకాశం నుండి నేలపైకి జారిపోయాయి. ఇది నాన్‌వెజ్ ప్రియులకు శుభవార్తగా మారగా... వ్యాపారులకు మాత్రం తీవ్ర ఆర్థిక నష్టాల కాలంగా మారింది. ప్రస్తుతం ఖమ్మం సహా తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా పౌల్ట్రీ వ్యాపారులు తలలు పట్టుకుంటున్నారు. మార్కెట్‌లో పోటాపోటీగా తక్కువ ధరలకు అమ్మకాలు జరుగుతున్నప్పటికీ వినియోగం పుంజుకోవడం లేదు. ఇది శ్రావణ మాసంలో మాంసాహార వినియోగానికి సంబంధించి మన సామాజిక ధోరణులపై గొప్ప ఉదాహరణగా నిలుస్తోందిలి

### ఖమ్మం మార్కెట్‌లో చికెన్ ధరలు డౌన్

శ్రావణ మాసం ప్రభావం ఖమ్మం జిల్లాలో స్పష్టంగా కనిపిస్తోంది. ఆదివారం నాటికి స్కిన్‌తో కూడిన చికెన్ ధర కిలోకు రూ.190గా ఉంది. స్కిన్‌లెస్ చికెన్ రూ.220, లైవ్ చికెన్ రూ.137గా నమోదైంది. గతంలో రూ.280-300 పలికిన చికెన్ ధరలు ఒక్కసారిగా ఈ స్థాయికి పడిపోవడం వినియోగదారులకు ఊరట కలిగించింది.

### మటన్ మాత్రం అదే స్థాయిలో...

అయితే, మటన్ ధరలు మాత్రం శ్రావణ మాసం ఎఫెక్ట్‌కి లోనవ్వలేదు. ప్రస్తుతం మటన్ కిలో ధర రూ.800 నుంచి రూ.900 వరకూ ఉంది. ఇది ప్రధానంగా మటన్‌కు ప్రత్యేకమైన వినియోగ వర్గం ఉండటమే కారణం.

### తెలుగు రాష్ట్రాల ట్రెండ్ ఇదే...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఇతర పట్టణాలు, గ్రామాల్లో కూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. కొన్ని చోట్ల స్కిన్‌తో కూడిన చికెన్ రూ.180, స్కిన్‌లెస్ రూ.200కే లభిస్తోంది. ఖమ్మంతో పోల్చితే ఇంకాస్త తక్కువగా ఉన్నాయన్నమాట. పౌల్ట్రీ వ్యాపారుల అంచనాల ప్రకారం ఈ ధోరణి శ్రావణ మాసం చివరి వరకు కొనసాగవచ్చని తెలుస్తోంది.

### మాంసాహార వినియోగం తగ్గిపోవడమే కీలకం

శ్రావణ మాసంలో భక్తులు, ముఖ్యంగా మహిళలు ఉపవాసాలు, వ్రతాలు చేయడం వల్ల మాంసాహార వినియోగం తీవ్రంగా తగ్గిపోతుంది. చాలామంది సంపూర్ణంగా మాంసాహారం మానేసి భక్తి కార్యాల్లో నిమగ్నమవుతారు. మాంసం తినే వారి సంఖ్యలో తగ్గుదల కనిపించడంతో డిమాండ్ పడిపోయింది. ఇదే ధరలు పడిపోవడానికి ప్రధాన కారణం.

### పౌల్ట్రీ వ్యాపారుల తప్పనిసరి నిర్ణయాలు

పౌల్ట్రీ ఫారాల్లో కోళ్ల ఉత్పత్తి నిరంతరంగా జరుగుతుండటంతో, కోళ్లను ఎక్కువ కాలం ఫారాల్లో ఉంచడం వ్యయబారం అవుతుంది. దాణా ఖర్చులు పెరిగిపోతాయి. అందుకే వ్యాపారులు కోళ్లను మార్కెట్‌కు తరలించి, తక్కువ ధరలకు విక్రయించాల్సి వస్తోంది. ఇది వారికీ గట్టిపోట్లు, వినియోగదారులకు గడచిన మాసాల కన్నా చవక రుచులు అందిస్తున్న సందర్భంగా మారింది.

### ఆగస్టు 25 వరకు ఈ ధోరణి కొనసాగే అవకాశమే

శ్రావణ మాసం ఆగస్టు 25తో ముగుస్తుంది. అప్పటిదాకా వినియోగం తక్కువగానే ఉంటుందని అంచనా. అయితే తరువాతి తితులలో వినియోగం మళ్లీ పెరగడం వల్ల ధరలు పునరుద్ధరించబడే అవకాశం ఉంది.

**నాన్‌వెజ్ ప్రియులకీ ఇది 'సీజన్ ఆఫర్' లాంటిదే!**

ఇప్పుడు చికెన్ ప్రేమికులకు ఇదొక మంచి సమయం. తక్కువ ధరలకు నాణ్యమైన చికెన్ దొరికే సందర్భం ఇది. పౌల్ట్రీ వ్యాపారులకు ఇది తాత్కాలిక నష్టాల కాలం అయినా, వినియోగదారులకు మాత్రం విందుభోజనాల సమయంగా మారింది.

# సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా రామ్ చందర్ నాయక్

**టేకులపల్లి - మహా :** భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడుగా తిరిగి గూగులోత్ రామ్ చందర్ ఎన్నిక... టేకులపల్లి మండల సిపిఐ కార్యదర్శి గూగులోత్ రామ్ చందర్ ను తిరిగి జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నారు. జిల్లా బాధ్యతలో ఉండి మండల పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పార్టీ ప్రజా సంఘాలు మహిళా సంఘం విద్యార్థి సంఘం యువజన సంఘం ఏఐటీయూసీ సంఘాలను బలోపేతం చేస్తానని కోరారు. ఎంతో నమ్మకంతో జిల్లా పార్టీ ఇచ్చిన బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు



# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం

## రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు... రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి

**భద్రాద్రి కొత్తగూడెం, జులై 27 (మహా):** మ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై కొత్తగూడెం ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు.

### ఉప ముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ

భారీ వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగుకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు ఖర్చు చేసే ఈ పథకం ద్వారా గిరిజన రైతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల స్థలంలో నిర్మించాలని, ఈ పాఠశాలలు ఇతర విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి అవసరమని, వైద్య పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పేదల సంక్షేమానికి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే మహాలక్ష్మి పథకం, 500 కే గ్యాస్ బండ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు . భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు.



దీనికిగాను ప్రతి సోమవారం వారం నిధులు విడుదల చేస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడానికి గాను బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. చేపపిల్లల పంపిణిలో ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం ద్వారా వారిని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

### మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ఆగస్టు రెండో వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ జాగ్రత్తలు పాటిస్తూ ప్రస్తుతం110 ఎంఎం చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటుగా, కౌంటింగ్ ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువు గట్ల పైన చెరువు సామర్థ్యం, ఎన్ని చేప పిల్లలు పెంపకం చేపడుతున్నాం, వాటి యొక్క ఉత్పత్తి ఎక్కడ నుంచి మరియు వాటి ఖర్చు తదితర పూర్తి వివరాలు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ

రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గత పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్న ఆయన, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడంపై కట్టుబడి ఉందన్నారు. వరదలు, వర్షాలకు సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..

అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేయు విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో శ్రావణమాసం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరిగేటట్లు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతివారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట ఏర్పడిన గుంటలను పూడ్చాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, అలా జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు.తీసుకోవాలన్నారు.ఆస్పత్రులు, వసతి గృహాలు పర్యవేక్షించడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతి నెల ఒక ప్రణాళిక ద్వారా ఆసుపత్రులు వసతి గృహాలు పరిశీలించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్, ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# తగినంత యూరియా ఇవ్వాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులకు యూరియా అందకపోవడం వల్ల తీవ్ర సంక్షోభం నెలకొనడంతో, కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఖరీఫ్ పంటల సాగు ఉద్ధృతంగా సాగుతున్న నేపథ్యంలో, ఆగస్టు 2025 నెలలో యూరియా వినియోగం 3 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ ఎం టి)కు పైగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ రాసిన తుమ్మల నాగేశ్వరరావు గారు, రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించాలన్నారు. ఇప్పటికే జూన్, జూలై నెలల్లో యూరియా సరఫరా తక్కువగా ఉండటంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లేఖలో స్పష్టం చేశారు.



రాష్ట్రంలోని 1.16 కోట్ల ఎకరాల పంటలలో ముఖ్యంగా వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం వద్ద 1.45 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే మిగిలి ఉండగా, ఏప్రిల్ నుండి జూలై 2025 మధ్య కాలంలో 2.37 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు నమోదైనట్టు తెలిపారు. ఈ లోటు వల్ల సాగు ప్రక్రియకు అంతరాయమయి పంట దిగుబడి నాణ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, అవసరమైన యూరియాను సమయానికి సరఫరా చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ఇప్పటివరకు అందించిన సహాయానికి కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతులకు మద్దతుగా మరింత సహకారం అందించాలని లేఖలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# టెస్ట్ ట్యూబ్ మాయలో దోపిడి

**ఖమ్మం, మహా:** సంతానం అనేది ఒక ఆత్మీయమైన కల. దంపతుల జీవితంలో అది ఒక గమ్యం, జీవనపరిమళం. కానీ ఆధునిక వైద్య శాస్త్రంలోకి ప్రవేశించిన “ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ “ పద్ధతి ఇప్పుడు ఒక వాణిజ్య భ్రమగా మారుతోంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం , వరంగల్ జిల్లాల్లో ఐ వి ఎఫ్ సరోగసీ పద్ధతులు న్యాయబద్ధ వైద్య సాధనంగా కాకుండా, మానవ విలువలు, హక్కుల్ని తుంచివేసే అక్రమ మాఫియాల బలహీనంగా మారుతున్నాయి. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ వెలిగించిన వెలుగు పడి, చీకటి కోణాలు స్పష్టమవుతున్నాయి. నిబంధనలేని క్లినిక్లు, పేద మహిళలపై మానవ దోపిడి, బిడ్డల డీఎన్ఏ అనర్థతలు ఇవన్నీ కలిపి మనం ఎదుర్కొంటున్న వైద్య రంగం లోపాలపై మేల్కొలిపే అల్లికగా మారుతున్నాయి.

## నిబద్ధతకన్నా లాభాలే కీలకం

ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలో గత ఐదేళ్లలో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ల సంఖ్య తలపోటుగా పెరిగింది. పేరుకు గైనకాలజిస్టులు, ఫెర్టిలిటీ నిపుణులు ఉండే వీటిలో చాలా కేంద్రాలు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి యం సి ఐ, ఐ సి యం ఆర్ నిబంధనలను అతిక్రమిస్తున్నాయి. “లైసెన్స్” అన్న పదాన్ని మాత్రమే పునరావృతం చేస్తూ, లోతైన ప్రమాణాలు పాటించకుండా సెంటర్లు రన్ అవుతున్నాయి. పలు క్లినిక్లలో ఆధునిక ఎంబ్రియాలజీ ల్యాబ్‌లు లేకుండానే చికిత్సలు చేస్తున్నారు. కొందరు రెటైర్డ్ నర్సులు, అనుభవం లేని టెక్నీషియన్ల చేతిలో పేషెంట్లు బాధితులవుతున్నారు.

## మానవ అక్రమాల ఉగ్రరూపం

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుపేద మహిళల జీవితాలే ఐ వి ఎఫ్ వ్యాపారానికి ఇంధనంగా మారాయి. వారిని అద్దె గర్భధారణకు వాడుతూ, అనేక సమాజబద్ధ హక్కులను తొలగిస్తున్న నిర్వాకం స్పష్టమవుతోంది. మహిళా చట్టాలను, శిశు సంరక్షణ హక్కులను తుంచివేస్తూ, వారి శరీరాన్ని ఒక కాంట్రాక్ట్ మోడల్‌గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గర్భధారణ సమయంలో ఎలాంటి వైద్య భద్రత లేకుండా, అప్రాప్యత స్థితిలో సర్జరీలు చేసి, జనించిన శిశువును వెంటనే వేరు చేసి తీసుకెళ్లడం లాంటి విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

## నిబంధనలపై కళ్లమూసిన వ్యవస్థ


ఖమ్మం జిల్లాలోని వైద్యాధికారుల నిఘా వ్యవస్థ పూర్తి స్థాయిలో వికారంగా మారింది. నిబంధనల ప్రకారం నెలకోసారి ఐ వి ఎఫ్ కేంద్రాల తనిఖీలు జరగాలి. ప్రతి కేంద్రానికి ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్, ఉద్యోగుల అర్హతా ధృవీకరణ, గర్భధారణకు సంబంధించిన శుద్ధ ప్రక్రియలు నిష్పక్షపాతంగా ఉండాలి. కానీ ఈ వ్యవస్థ అంతా తారుమారై, అక్రమాలకు అనుకూలంగా వ్యవహరిస్తోంది. ఫిర్యాదులు వచ్చినా స్పందించని అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ మాఫియా ఇంతలా వృద్ధి చెందింది.

## గందరగోళపు కుట్రలు

సృష్టి ఐ వి ఎఫ్ కేసులో తల్లిదండ్రుల డీఎన్ఏ సరిపోకపోవడం ఒక భయంకరమైన సంకేతం. ఖమ్మంలోనూ ఇలాంటి అనేక కేసులు వస్తున్నా, అవి నిజంగా ప్రజల ముందుకు రాలేవు. డీఎన్ఏ అసమానతలు ఒక కుటుంబ జీవితం మొత్తాన్ని నాశనం చేస్తాయి. శిశువుకు తల్లిదండ్రుల పేరెంటేజ్ తెలియకపోవడం, పుట్టుక వెనుక ఎవరు ఉన్నారన్న సందేహాలు మానసికంగా బలహీనతను కలిగిస్తాయి. ఇవి భవిష్యత్తులో జాతీయ స్థాయిలో పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉంది.

## ఐవిఎఫ్ చట్టాల నిర్వాహక లోపం

ఐ వి ఎఫ్, సరోగసీ చట్టాల పరంగా కేంద్ర ప్రభుత్వం 2021లో కొన్ని మార్గదర్శకాలు జారీ చేసినా, రాష్ట్ర స్థాయిలో అవి అమలుకావడంలో తీవ్ర లోపాలు కనిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో ఐ వి ఎఫ్ కేంద్రాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన మెరిట్ ఆధారిత వ్యవస్థ లేకుండా, ఎవరికైనా డబ్బు ఉంటే కేంద్రం ఓపెన్ చేసుకునే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నైతికత, మానవతా విలువల పరిరక్షణ పూర్తిగా పక్కనబడిపోయింది.




## వ్యవస్థ పునర్నిర్మాణం అవసరం

ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల నుంచి బయటపడాలంటే కేవలం విచారణలకే పరిమితమవకూడదు. క్షేత్రస్థాయిలో విశ్లేషణ, ప్రతి ఐ వి ఎఫ్ కేంద్రంలో లైసెన్స్ ఆడిట్, డాక్యుమెంటేషన్ తనిఖీలు, మహిళల ఆరోగ్య భద్రతకు హామీ ఇచ్చే విధానాలు రావాలి. పేద మహిళలపై జరుగుతున్న మానవ అక్రమాలపై చట్టబద్ధంగా హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయాలి. ప్రతి బిడ్డ పుట్టిన తరువాత డీఎన్ఏ పరిశీలనను తప్పనిసరి చేసి, కుటుంబానికి సరైన హక్కులు కల్పించాలి.

## మానవతా విలువల చీకటి వరుసకి తెరపడాలి

టెక్నాలజీ దోపిడీకి మారిందంటే అది మన వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనం. ఖమ్మం జిల్లాలో ఐ వి ఎఫ్ వ్యాపారంగా మారడమంటే అది పాశవిక వ్యాపార తపనకు ఉదాహరణ. ఒక మహిళ శరీరాన్ని అద్దెకు తీసుకుని, పుట్టిన బిడ్డను కొనుగోలు చేసే ప్రక్రియ - ఇది మన సాంఘిక విలువలకు, చట్టాలకు, మానవతా విలువలకు తగిన దూషణ. ఇప్పుడు అయినా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, న్యాయవ్యవస్థ మేల్కొని ఈ వ్యవస్థను సమూలంగా శుద్ధి చేయాలి.

## ఐవీఎఫ్ వ్యాపారం ఎలా జరుగుతోంది?

ఐ వి ఎఫ్- అంటే “ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్” అనేది తల్లితనానికి ఆశగా కనిపించే వైద్య సాంకేతికత. కానీ ఈ ప్రక్రియను వాణిజ్య మోడల్‌గా మలచి, మహిళల శరీరాన్ని ‘ఉత్పత్తి కేంద్రంగా’ మార్చే విధంగా ప్రైవేట్ ఐ వి ఎఫ్ సెంటర్లు వ్యవహరిస్తున్నాయి. ఈ వ్యాపారం సాంకేతికత, మానవ శరీరం, డబ్బు, మార్పిడి వ్యవస్థల ముడిపడిన భారీ జాలంగా విస్తరించిపోయింది. క్రిందివిధంగా ఇది సాగుతుంది